# శతమానం భవతి

## అనుక్షణం అంతర్మథనం



కల్వకుంట్ల చంద్రశేఖర రావు
జన్మదినం:
ఫిబ్రవరి 17, 1954

కేసీఆర్ మాట ఎంత ప్రభావవంతమో.. మౌనం కూడా అంతే బలమైనది. శివుడు ధ్యానముద్రలోకి వెళ్లిపోయినట్టు.. అప్పుడప్పుడూ ఆయన అంతర్ముఖుడు అవుతుంటారు. ఆ సమయంలో రోజుల తరబడి ఆ మథనం కొనసాగుతూనే ఉంటుంది. అప్పుడు కేసీఆర్ అంతరంగం ఓ రగిలే అగ్నిపర్వతం. ఎదలోతుల్లో ఎగజిమ్మిన లావాను బుద్ధిబలంతో అణచివేసి సరికొత్త కేసీఆర్‌గా రూపాంతరం చెందుతారు. ఒకచోట ఆగిపోవడం ఆయనకు అలవాటు ఉండదు. తెలంగాణ సాధించిన క్రెడిట్‌ను మించి ఏముంటుంది? ఆయన అక్కడికే తృప్తి పడితే వచ్చిన తెలంగాణ పదుగురు మెచ్చుకునే రాష్ట్రంగా ఎదిగేదా? నిల్వనీరులా ఉండటం ఆయన వైఖరి కాదు. ఆయనో నిరంతర స్రవంతి. సమస్య మూలం తెలుసుకునే వరకూ పట్టు వదలరు. ఆపై దాన్ని సమూలంగా పరిష్కరించడంలోనూ అదే పంథాను అనుసరిస్తారు. ఈ ఏకాగ్రతే.. కేసీఆర్‌ను భాషా కోవిదుడిగా మార్చింది. ఆ అంతర్మథనమే ఆయన్ను తిరుగులేని రాజకీయ నాయకుడిగా తీర్చిదిద్దింది. ఉద్యమ సమయంలో, రాష్ట్ర నిర్మాణ క్రమంలో ఆయన విలక్షణతను నిరూపించింది. ప్రతీ పథకంపై డజన్ల కొద్దీ సమావేశాలు, గంటల కొద్దీ సమాలోచనలు నిర్వహించగల శక్తినిచ్చింది. పైగా ఒక విషయాన్ని ఎన్నిసార్లు చెప్పినా ప్రతిసారీ అంతే తన్మయత్వంతో చెబుతారు. అదే రస స్ఫూర్తితో, ఆసక్తిదాయకంగా వివరించగలరు. ఎవరైనా ఏదైనా చెబితే చివరిదాకా ఓర్పుగా వింటారు. సందేహం వస్తే ఉపప్రశ్న వేస్తారు. ఆ చెప్పే వ్యక్తి దానికి సమాధానం దాటవేసే ప్రయత్నం చేస్తే హర్షించరు. ఆధార పూర్వకంగా చెప్పగలిగితే.. ఆ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటారు. ఇది గొప్ప నాయకుడి లక్షణం. ఉత్తమ పాలకుడి స్వభావం.

## అనుభవ సారం

ప్రజలు తమ సమస్యలకు తక్షణ పరిష్కారం కోరుకుంటారు. కానీ, పాలకుడు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించాలి. ప్రజలు చెప్పినట్టు వినాలి. అదే సమయంలో ప్రజలకు తానేం చేయాలనుకున్నాడో నేర్పుగా చెప్పి, ఓర్పుగా ఒప్పించాలి.

• **కల్వకుంట్ల చంద్రశేఖర రావు**

## క్యా బాత్‌హై!

